# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 12, మే 2023 8 పేజీలు




## పర్యావరణాన్ని, సహజ వనరులను కాపాడుదాం

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

2 లో..

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

పర్యావరణాన్ని కాపాడుకుంటూ సహజ వనరులను పొదుపుగా విని యోగిస్తూ ముందు తరాలకు అంది ద్దామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్ పర్యావరణ పరిరక్షణ కొరకు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన లైఫ్ స్టైల్ పర్ ఎన్విరా ల్‌మెంట్ కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.



## పోరాటాలతో పుట్టిన పార్టీయే
# కమ్యూనిస్టు పార్టీ

- కేసీఆర్ ఇచ్చిన హామీలపై సీపీఐ పోరాటం కొనసాగిస్తాం
- రాష్ట్రంలో 3లక్షల ఎకరాలు కాదు 11 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలిచ్చే దాక కొట్లాడుతాం
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట రెడ్డి

వివరాలు 2 లో..

బెల్లంపల్లి, ప్రభాతవార్త

చాయ్‌వాల పేరుతో దేశంలో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుంచి దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు దేశవ్యాప్తంగా సీపీఐ పోరాటం కొనసాగిస్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. బెల్లంపల్లి అసెంబ్లి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ చేపట్టిన ప్రజాపోరు యాత్ర ముగింపు సందర్భంగా సీపీఐ నియోజకవర్గ సెక్రటరీ రేగుంట చంద్రశేఖర్ అధ్యక్షతన బుధవారం రాత్రి బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన బహిరంగ సభకు చాడా ముఖ్యఅతిథిగా హా జరై ప్రసంగించారు.

## రైస్ మిల్లర్లు నిర్ధేశిత లక్ష్యాలను త్వరగా
# పూర్తి చేయాలి



2 లో..

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

రైస్ మిల్లర్లకు కేటాయించిన నిర్ధేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గరువారం రోజున కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్‌తో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

2 లో..

## కేసీఆర్ అవినీతి పాలనకు ప్రజలు
# చరమగీతం పాడాలి

-బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి

4లో...



బెల్లంపల్లి, ప్రభాతవార్త

రాష్ట్రంలో సిఎం కేసిఆర్ అవినీతి, నియంతృత్వ, నిరంకుశ పాలనకు రానున్న ఎన్నికల్లో ప్రజలు చరమ గీతం పాడాలని బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యుడు పెద్దపల్లి మాజీ ఎంపి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు.

## విధుల పట్ల అంకితభావం
# చిత్తశుద్ధితో పనిచేయాలి

2 లో..



.. జిల్లా ఎస్పి కె.సురేష్‌కుమార్

... రెబ్బెన పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

రెబ్బెన, ప్రభాతవార్త : విధుల పట్ల అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె. సురేష్‌కుబార్ ఐపీఎస్ అన్నారు.

## స్పష్టమైన ఓటర్ల జాబితాను
# రూపొందించాలి

వివరాలు 8 లో..



-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

నూతన ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో సవరణాలు తొలగింపుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.




# పోరాటలతో పుట్టిన పార్టీయే కమ్యూనిస్టు పార్టీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** చాయ్‌వాల పేరుతో దేశంలో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుంచి దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు దేశవ్యాప్తంగా సీపీఐ పోరాటం కొనసాగిస్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. బెల్లంపల్లి అసెంబ్లి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ చేపట్టిన ప్రజాపోరు యాత్ర ముగింపు సందర్భంగా సీపీఐ నియోజకవర్గ సెక్రటరీ రేగుంట చంద్రశేఖర్ అధ్యక్షతన బుధవారం రాత్రి బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన బహిరంగ సభకు చాడా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో ఉన్న 70లక్షల కోట్ల నల్ల డబ్బును బయటకు తీసి ప్రతి కుటుంబానికి వారి బ్యాంకు ఖాతాలో 15లక్షలు వెస్తానన్న ప్రధాని మోదీ ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. నాడు 420 రూపాయలు ఉన్న వంటగ్యాస్ సిలిండర్ ధర నేటి మోది పాలనలో 1200లకు పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సవరించేందుకు ప్రధాని మోది కుట్ర పన్నారని చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. సవరించడం కాదు ఉన్న రాజ్యాంగాన్ని ఉన్నట్టే అమలు పర్చాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పుడే పేదవాడి ధనికుడు అవుతాడని ఈ విషయాన్ని ప్రధాని మోడి గుర్తించాలని కోరారు. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటికరణ చేయబోమని రామగుండం ఎరువుల కర్మా గారం ప్రారంభోత్స వంలో చెప్పిన ప్రధాని నేడు కార్పోరేట్ కంపెనీ లకు సింగరేణి బొగ్గు గనులను అప్ప గించేం దుకు కొత్త బొగ్గు బ్లాకులకు గ్లోబల్ టెండర్లు పిలవడమేంటని చాడ వెంకటరెడ్డి కేంద్ర ప్రభు త్వాన్ని ప్రశ్ని ంచారు. అమరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రన్ని పాలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో 11లక్షల ఎకరాల పోడుభూములు ఉన్నాయని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం నేడు పోడుభూములు 3లక్షల ఎకరాలే అని మాట మర్చిందన్నారు. 2018లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ మరో పోరాటం చేపడుతుందని అందుకు రాష్ట్ర ప్రజలు సన్నద్ధం కావాలని చాడ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యోగులు సమ్మె బాట పడుతున్నారని వీఏఓలు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఓపిఓలు సమ్మె చేస్తుంటే వారిని ప్రభుత్వం బెదింరించడం సరైంది కాదన్నారు. మునుగోడు ఎన్నికల్లో బిజేపిని ఓడించేందుకు బీఆర్ఎస్ పార్టీతో సీపీఐ పార్టీ కలిసిందే తప్ప ప్రజా సమస్యలపై పోరాటం చేయకూడదని కాదన్నారు. ప్రజా, కార్మిక పోరాట యోధుడు గుండా మల్లేష్ ఆశయాల సాధనకు రానున్న అసెంబ్లి ఎన్నికల్లో బెల్లంపల్లి అసెంబ్లి స్థానంలో సీపీఐ పోటీ చేయాలని భావిస్తున్నట్లు చాడ వెంకటరెడ్డి ప్రకటించారు. బెల్లంపల్లి ప్రాంత ప్రజలు కార్మికుల కొరకు పోరాడే పార్టీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ సభలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్లె నరసింహ, కొమురంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల సీపీఐ పార్టీ సెక్రటరీలు బద్రి సత్యనారాయణ, రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేణ శంకర్, మహిళా సమాఖ్య రాష్ట్ర సెక్రటరీ గుండా సరోజన, జిల్లా సెక్రటరీ చంద్రకళ, రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు చిప్ప నర్స య్య, మిట్టపల్లి వెంకటస్వామి, టౌన్ సెక్రటరి దాసరి శ్రీధర్, దాగం మల్లేష్, మామిడాల రాజేశం, కామెర మల్లయ్య, మేకల దాసు, శాలిగాం మహేష్, బొంతల లక్ష్మీ నారాయణలతో పాటు పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# విధుల పట్ల అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేయాలి

.రెబ్బెన, ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** విధుల పట్ల అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె. సురేష్‌కుబార్ ఐపీఎస్ అన్నారు. గురువారం రెబ్బెన పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పి ఆకస్మిక తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను రెబ్బెన ఎస్ఐ భూమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో రోజువారిగా నమోదవుతున్న ఫిర్యాదులు, కేసుల రికార్డులను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ రిసెప్షన్,లాకప్, మెన్ బ్యారెక్, టెక్నికల్ రూంలను పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి వారి విధుల గురించి అడిగారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిసెప్షన్ కౌంటర్‌ను సందర్శించి పిర్యాదు స్వీకరించిన అనంతరం నమోదు చేసిన రిసెప్షన్ డైరీని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంగా ఉండాలని , పజ్రలకు ఎళ్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొ న్నారు. న్యాబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని, ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవా లన్నారు. అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించిన వెంటనే తనిఖీ చేయాలని సూచిం చారు. అక్రమ మార్గంలో ఎటువంటి అ సాంఘీక కార్యకలాలకు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషిచేయాలని తెలిపారు. ఆర్ధిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు. విజబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతీ రోజు వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేర స్తులను తనిఖీ చేయాలని తెలి పారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామా లలో మరియు ప్రజలకు యువ కులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధి కారులు, సిబ్బంది అవగాహన కార్య క్రమాలు నిర్వమించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో రెబ్బె సీఐ అల్లం నరేందర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



# ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో శిశువు మృతి

జగిత్యాల, ప్రభాతవార్త :

ఓ వైపు తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రభుత్వాసుపత్రుల్లోనే పురుడు పోసుకోవాలని, అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. కానీ పలు ఆసుపత్రుల్లో మాత్రం వైద్యుల నిర్లక్ష్యంతో రోగులు ఏమైపోతారో తెలియని పరిస్థితి నెలకొంటుంది. తాజాగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలో గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన శిశువు మరణించిన సంఘటనలో బాధిత కుటుంబ సభ్యులు చేసిన ధర్నాలో బిజెపి జగిత్యాల అసెంబ్లీ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి తదితరులతో కలిసి అట్టి ధర్నాలో పాల్గొన్న బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్‌మోహన్, ఈకార్య క్రమంలో యువమోర్చా సారంగాపూర్ అధ్యక్షులు దీటి వెంకటేష్, సామల సతీష్, మోహన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి తగున్యాయం చేసి, మాత శిశు కేంద్రంలో ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా చూడాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంత నిర్లక్ష్యంతో ఎలా వ్యవహరిస్తారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగుల కుటుంబ సభ్యులతో పాటు బంధు వులు కూడా ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్దమయ్యారు. నిర్లక్ష్యం చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## రైస్ మిల్లర్లు నిర్ధేశిత లక్ష్యాలను
# త్వరగా పూర్తి చేయాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** రైస్ మిల్లర్లకు కేటాయించిన నిర్ధేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గరువారం రోజున కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్‌తో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లర్లకు నిర్ధేశించిన లక్ష్యాలను ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. 2022-23 సంవత్సరానికిగాను 2లక్షల 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 30 వేల 400 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, మిగతా లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2021-22 సంవత్సరానికి సంబంధించి సి.ఎం.ఆర్ ప్రక్రియను ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పౌరసరఫరాల శాఖకు కేటాయించిన లక్ష్యాన్ని 3రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పౌరసరఫరాల శాఖకు కేటాయించిన లక్ష్యాన్ని 3రోజుల్లోగా పూర్తి చేయాలని ఎఫ్.సి.ఐ.కు కేటాయించిన కోటా ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లర్లు 2022-23 సంవత్సరానికి సంబంధించిన వరిధాన్యంను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, సంబందిత అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు

# పర్యావరణాన్ని, సహజ వనరులను కాపాడుదాం

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** పర్యా వరణాన్ని కాపాడు కుంటూ సహజ వనరులను పొదుపుగా వినియోగిస్తూ ముందు తరాలకు అందిద్దామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్ పర్యావరణ పరిరక్షణ కొరకు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ సంస్థ ఆధ్వ ర్యంలో రూపొందించిన లైఫ్ స్టైల్ పర్ ఎన్విరాల్‌మెంట్ కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుచక్తి, త్రాగునీరు, సహజ వనరులను పొదుపుగా వినియోగించాలని, స్వచ్ఛ భారత్, ఆరోగ్య అలవాట్ల అమలు, ఎలక్ట్రానిక్ వేస్ట్ నియంత్రణ చేస్తూ పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఎల్.ఈ.డి/ట్యూబ్ లైట్లను వాడాలని, గ్రామీణ ప్రాంతాలలో నీటి వనరుల రక్షణ చర్యలు, ఎలక్ట్రానిక్ పరికరాలను ఈ-రిసైక్లింగ్ యూనిట్లకు అందించాలని, జలశయాలను, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని, ఎలక్ట్రానిక్ పరికరాలను పారవేయకుండా మరమ్మత్తు చేసి వాడుకోవాలని, పెన్‌డ్రైవ్, హార్డ్‌డ్రైవ్ కంటే క్లౌడ్ స్టోరేజ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, షాపింగ్ కోసం ప్లాస్టిక్ సంచులకు బదులుగా బట్ట సంచులను ఉపయోగించాలని, రీచార్జ్ చేయగలిగిన లిథియం సెల్స్ వినియోగించాలని వివిధ కార్యక్రమంలో పర్యావరణ రహిత ప్రత్యామ్నాయాలను వాడేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ బోర్డు అనలైజిస్ట్ రంజిత్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## లక్ష్మి నృసింహా ఆలయాన్ని దర్శించుకున్న
# మహిళా కమిషన్ చైర్‌పర్సన్

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం పక్షాన అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారి శేష వస్త్రంతో పాటు చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, రెనవేషన్ కమిటీ సభ్యులు అక్కనపెల్లి సురేంధర్, వేముల నరేష్, స్తంభంకాడి మహేష్, చుక్క రవి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

**- పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**
**- కాంగ్రెస్‌లో పలువురి చేరిక**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఎన్టీపీసీలోని ఒక ప్రైవేట్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి.రషీద్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమానికి ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.ఆసిఫ్ పాషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు అనుబంధ రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, డ్రైవర్లు, క్లీనర్లు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రనక, పగలనక ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వందల, వేల కిలోమీటర్లు అనేక ప్రాంతాలు తిరుగుతూ విధులు నిర్వహించి డ్రైవర్లు, క్లీనర్లు ఎదుర్కొనే అనేక సమస్యలు తనకు తెలుసునని, సమస్యల సాధన కోసం గత 30 సంవత్సరాలుగా పని చేస్తున్న తాను రాబోయే రోజుల్లో కూడా ఇదే విధంగా పని చేస్తానని, మీ అందరి ఆశీర్వాదంతో, సహకారంతో ఈ నియోజక వర్గం నుంచి చట్ట సభల్లో అడుగు పెట్టే అవకాశం మరెంతో దేఊరంలో లేదని, ఆశయ సాధన కోసం మీరంతా కూడా పని చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఎండ.ఇసలీం, పీనాస్, రమణ, డేవిడ్, మృత్యుంజ, మోసిన్, అఖిల్, సుమారు 100 మంది డ్రైవర్లు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు పెండ్యాల మహేష్, మరీదు మురళీక్రిష ్ణ గౌడ్, ముచ్చకుర్తి రమేష్, యుగేందర్, మహమ్మద్ గౌస్, ఉప్పుల సురేష్, ఇందారపు సాయి, సుదామల్ల జయక్రిష్ణ, మనీ, ఈదునూరి నావి నర్స య్య తదితరులున్నారు.

## పలు వివాహాలకు ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన గాజుల రమేష్ కూతురు పూజిత వివాహానికి, ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన నాగుల మల్యాల శంకరయ్య కూతురు హేమలత వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక కెసిఆర్ సేవా దళం నాయకులు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్ యక్షులు, జూలపల్లి మండలం జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా, వెంటనే స్పందించి కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, సేవా దళం నాయకుల ద్వారా సహాయాన్ని గురువారం అందజేశారు. అడుగగానే స్పందించి సహాయం అందించిన జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయి నాథ్, కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ షకీల్, మహ్మద్ రఫీ, జిల్లా నాయకులు జెట్టి సతీష్, దండె రఘు, బింగి రాజు, అమరగాని శ్రీనివాస్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన చేసి... రహదారికి మరమ్మతులు

చందుర్తి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి ఇందిరాచౌక్ వరకు ప్రధాన రహదారికి డివైడర్ ఏర్పాటు చేయగా రోడ్డుకు ఇరువైపులా పూర్తిగా దెబ్బతిన్న రోడ్డును గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు భిక్షాటన చేసి గుంతలను మొరంతో పూడ్చారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు దత్తత తీసుకున్న గ్రామాన్ని గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి చేయకుండా కేవలం ఊకదంపుడు ఉపన్యాసాలతో రుద్రంగి మండల ప్రజలను మోసం చేస్తున్నారని డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి అన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం నిర్మించినటువంటి డివైడర్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా కేవలం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యేకు కనువిప్పు కలిగి ఈ ఎన్నికల నేపథ్యంలోనైనా



రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌శాఖ అధ్యక్షులు తర్రె మనోహర్, కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, కటూనకరి దాసు, పరంధాములు, అభిలాష్, మనోజ్, పల్లి గంగాధర్, గండి నారాయణ, యాదగిరి, మధు, అక్కనపల్లి శ్రీనివాస్, పుట్టుకపు మహిపాల్‌రెడ్డి, దువ్వాక గంగాధర్, ఆకుల గగన్, దిలీప్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ సెంటర్లు పరిశుభ్రత పాటించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మున్సిపల్ పరిధిలోని చికెన్ సెంటర్లను నిర్వహకులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని పలు చికెన్ సెంటర్‌లను మున్సిపల్ కమీషనర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పుసాల రోడ్డులోని గౌస్ చికెన్ సెంటర్ వద్ద నిలువ ఉంచి చికెన్ వ్యర్థాలను వెంటనే తొలగించాలని, దుర్గంధం రాకుండా షాప్ యాజమానులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇష్టానుసారంగా వ్యర్థాలను రోడ్లపై పారవేయడం చేస్తే జరిమానాలు విధిస్తామని అన్నారు. గౌస్ చికెణ్ సెంటర్ వద్ద తీవ్రమైన దుర్గంధం వెదజల్లడం అధిక మొత్తంలోవ్యర్థాలు నిలువ ఉంచినందుకు షాప్‌ను సీజ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ తదితరులున్నారు.

## వేల్పుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లాకు చెందిన ఎన్ఐఆర్ దంపతులు వేల్పుల వీణా శ్రీకుమార్ కుమార్తె శ్రీధ్రితి ఏడవ జన్మదినం సందర్భంగా స్ఫూర్తి మానసిక వికలాంగులకు వేల్పుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిత్యవసర సరుకులు, బియ్యం, పప్పు, నూనె, రవ్వ, అటుకులు తదితర సామాగ్రి అందించారు. ఫౌండేషన్ సభ్యులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వేల్పుల రమేష్, రాజు, మేకల సతీష్, పడాల శ్రీను, అభినవ్ తదితరులున్నారు.

## శ్రీనిక పిల్లల ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలో ఉన్న శ్రీనిక పిల్లల ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించామని పెద్దపల్లి స్టేషన అగ్ని మాపక అధికారి దేవనంది శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం పెద్దపల్లిలోని కమాన్ రోడ్డు వద్ద ఉన్న శ్రీనిక పిల్లల ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన జాగ్రత్తలను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు, నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ అదనపు ప్రధాన అగ్ని మాపకుడు ఎండి.సిరాజోద్దీన్, వాహన చోధకుడు జి.శ్రీనివాస్, అగ్నిమాపకులు బి.శ్రావణ్ కుమార్, పి.నరేందర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ I ఏరియాను సందర్శించిన చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ అధికారి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాను చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ అధికారి బి.హనుమంత రావు గురువారం సందర్శించారు. ముందుగా మేడిపల్లి ఓపెన్ కాస్ట్‌ను పరిశీలించారు. ఇందులో భాగంగా బేస్ వర్క్‌షాప్, సర్ఫేస్, క్యాంటీన్ బంకర్ ఏరియాలో పరిశీలించి, అక్కడున్న ఓల్డ్ కేబుల్స్, స్క్రాప్‌ను తొందరగా తీసివేసే విధంగా చేయాలని ఆదేశించారు. సింగరేణి ఆస్తులను, స్థలాలను కాపాడాలని, ఎవరైనా సింగరేణి స్థలాలను కబ్జా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మేడిపల్లి మెనేజర్ మల్లికార్జున్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ జె.ఉమేష్, చందా శ్రీనివాస్ తదితరులున్నారు.

## రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించిన డిఎంఎస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని రెస్క్యూ స్టేషన్‌ను బెంగళూర్ రీజియన్ డిఎంఎస్ ఐ.సత్యనారాయణ గురువారం సందర్శిం చారు. ఈ మధ్య ఎమర్జెన్సీలో యాక్టీ వ్‌గా పార్టిసిపేట్ చేసిన సింగరేణి రెస్క్యూ టీమ్స్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రెస్క్యూ అధికారులు డిఎంఎస్ సత్యనారాయణకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ మాధవ రావు, ఇన్‌స్ట్రక్టర్స్ భాస్కర్ రెడ్డి, తిరుపతి, బిగ్రేడ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## పెండ్లి కుమారుడు విద్యుత్‌షాక్‌తో మృతి

*మహబూబాబాద్ రూరల్, మే 11, ప్రభాతవార్త*

పచ్చని పందిరిలో పెండ్లి పీఠలపై కూర్చొని ఏడడుగులు నడువాలనుకున్న వరుడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వివరాల్లో వెళితే....మండలంలోని బ్రాహ్మణ పల్లి, లక్ష్మిపురం గ్రామ శివారు కొమ్ముగూడెంనకు చెందిన భూక్య యాకుబ్ (25) శుక్రవారం పెండ్లి ఉండగా ఇంటిలో వైర్లు సరిచేస్తుండగా ప్రమాధవశాత్తు విద్యుత్ ఘూతానికి గురై అక్కడిక్కడే మృతిచెందాడు. శుక్రవారం పెండ్లి పీఠలపై కూర్యోవల్సిన వరుడు మృతిచెందటంతో కుటుంబలో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# సింగరేణి భూముల క్రమబద్ధికరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త






బెల్లంపల్లి జివో నంబర్ 76 క్రింద సింగరేణి సంస్థ భూములలో నివాసం ఏర్పరచుకొని జీవిస్తున్న వారు యాజమాన్య హక్కు పొందేందుకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం గడువును జూన్ 30వ తేదీ వరకు పొడగించడం జరిగిందని, అర్హత గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోస్ అన్నారు. గురువారం రోజున బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్యామలదేవితో కలిసి తహసిల్దార్, మున్సిపలన కమిషనన, మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్లతో జివో నెంబర్ 76 అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ సింగరేణి భూములలో నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి యాజమాన్యం హక్కు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నామమాత్రపు ధరకే భూములను అందించి పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లిలో దాదాపు 6వేల 700 దరఖాస్తులు రాగా 200 మందికి పట్టాల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ రుసుము చెల్లించి అర్హత కలిగిన వారికి వెంటనే పట్టాలు పంపిణి చేయడం జరుగుతుందని, ఈ విషయపై వార్డు కౌన్సిలర్లు తమ పరిధిలో అర్హత కలిగి పట్టాలు పొందవలసి ఉన్న వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. జివో నెంబర్ 76 నిబంధనల మేరకు 2014 జూన్ 2 కంటే ముందు నివాసం ఉన్న వారికి అవకాశం కల్పించడం జరిగిందని, అర్హులు లబ్ధి పొందాలని ఉద్దేశంతో ప్రభుత్వం కటాఫ్ తేదీని 2020 జూన్ 2గా మార్చడం జరిగిందని, దరఖాస్తు చేసుకొనుటకు జూన్ 30వ తేదీ వరకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకొని వారు, గతంలో సరైన ఆధారాలు లేక దరఖాస్తు చేసుకోలేకపోయినవారు, దరఖాస్తు చేసుకొని పట్టా పొందని వారు దరఖాస్తు చేసుకొవ్చని, ఆయా ప్రాంతాలలోని పురపాలక సంఘాల కమిషనర్లు వార్డు కౌన్సిర్లు తమ పరిధిలో ప్రజలకు అవగామన కల్పించాలని తెలిపారు. జివో నిబంధనల ప్రకారం స్థలంలో నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్నట్లు ఆధారం చూపించాల్సి ఉంటుందని, ఇంటి పన్ను, ఇంటికి సంబంధించిన నెంబర్ రసీదులు, నల్లా పన్ను, విద్యుత్ బిల్లు లాంటివి ఆధారల క్రింద దాఖలు చేయాలని, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటరు కార్డు లాంటివి దరఖాస్తుతో పాటు జత చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడాలి

**-బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



రాష్ట్రంలో సిఎం కేసిఆర్ అవినీతి ,నియంతృత్వ, నిరంకుశ పాలనకు రానున్న ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడాలని బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యుడు పెద్దపల్లి మాజీ ఎంపి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో రైల్వే స్టేషన్ ఎదురుగా గల ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన బిజేపి జెండాను ఆవిష్కరించారు. తదుపరి భారీ మోటార్ సైకిల్ రానయలీ ప్రారంభించారు. వివేక్ వెంకటస్వామితో పాటు బిజేపి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మల్లికార్జున్, సైకిల్ రానయలిలో బిజేపి జిల్లా అధ్యక్షుడు రఘునాథన వెరబెల్లి, జిల్లా ప్రధాన కార్యదర్శలు మునిమంద రమేష్, అందుగుల శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ కోడి రమేష్లతో కలిసి వివేక్ వెంకటస్వామి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పట్టణంలోని టేకుల బస్తి, పాత జయం కార్యాలయ చౌరస్తా, గంగారం నగర్‌లో వివేక్ వెంకటస్వామి జెండాలు ఆవిష్కరించారు. తదుపరి వారు మాట్లాడుతూ అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసిపోయి రైతులు ఆగమవుతుంటే మంత్రులు, ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనాలతో హంగామా చేస్తున్నారని విమర్శించారు. తడిసిన వడ్లను కొనుగోలు చేస్తామని సిరిసిల్లలో ప్రకటించిన కేటిఆర్ మొన్న బెల్లంపల్లికి వచ్చినప్పుడు ఆ మాట ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. బెల్లంపల్లిపై ఎంతో ప్రేమ ఉంటే ఇప్పటివరకు ఎందుకు అభివృద్ధి చేయలేదని, ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదని నిలదీశారు.

**-కౌలు రైతులకు భీమా ఇవ్వాలి**

కౌలు రైతులకు రైతు భీమా, పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డిజిల్, కరెంట్, ఆర్టీసీ చార్జిలతో పాటు నిత్యావసరాలు, లిక్కర్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజల పై భారం మోపిందని మండిపడ్డారు. రేషన్ షాపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఐదు కిలోల బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. పేదల అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌ను గద్దెదించి బిజేపికి పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా,పట్టణ నాయకులు, కొయ్యల ఎమాజీ, తిరుపతి, సబ్బని రాజనర్సు, ముడిమడుగుల శ్రీనివాస్, కొప్పిరాల విజయ్, నాగరాజు, శైలెందర్ సింగర్, ఎర్కల నర్సింగ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ అవగాహన కార్యక్రమంపై పోస్టర్ విడుదల

మందమర్రి, ప్రభాతవార్త




జూన్ 5న జరిగే పంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణం మద అవగాహన కల్పించాలని మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్టేట్ గర్నమెంట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి రంజిత్ కుమార్, ఎస్ఓటు జియం రాజశ్వర్‌రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పర్యావరణ జీవన విధానం కొరకు విద్యుత్ నీరు పొదుపు చేయాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, పర్యావరణానికి అనుగుణంగా ఉండే పద్ధతులు వాడాలని, శుభ్రత పాటించాలని, ఆరోగ్య చర్యలు తీసుకోవాలని, ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలు తగ్గించేలా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిజామాబాద్ రీజన్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి ఎం.రవీందర్, ఏరియా పర్యావరణ అధికారి పి.ప్రభాకర్, ఎస్టేట్ అధికారి కుమారస్వామి, సీనియర్ ఐటి ప్రొగ్రామర్ కె.రవి, పర్యావరణ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిర్యాల వార్త

## పాత్రికేయుడు రవి వాల్మీకి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి

మందమర్రి, ప్రభాతార్త



మందమర్రి పట్టణంలో నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ పాత్రికేయుడు బొడ్డు రవి వాల్మీకి కుటుంబాన్ని గురువారం వివేక్ వెంకటస్వామి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవి కుటుంబానికి బిజేపి పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్, అందుగుల శ్రీనివాస్, పైడిమాల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వైద్య సేవలు

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం శంకరపల్లి, గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఏరియా హాస్పిటల్ రామకృష్ణపూర్ వైద్య సిబ్బంది వారిచే మహిళల వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన సదస్సు వివిధ వ్యాధులకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.రామ్మోహన్, స్టాఫ్ నర్స్ సుశీల, సంతోష్, రవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బిజేపి ఖాయం

హాజీపూర్, ప్రభాతవార్త



వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజేపి అధికారంలోకి రావడం ఖాయమని బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ వివేక్ వెంకట్ స్వామి అన్నారు. గురువారం హాజీపూర్ మండలంలోని ర్యాలీ గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బిజేపి జెండా గద్దెను ఆయన ప్రారంభించి, జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షలు రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో ఘనంగా సామల సదాశివ మాస్టారు జయంతి

<u>కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :</u>





కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం మరియు తెలుగు సాహితి సదస్సు వారి ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ బస్టాండ్ ఎదురుగా గల కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహిత తెలంగాణకు చెందిన తెలుగు ఉర్దూ రచయిత, హిందుస్తానీ సంగీత పండితు, హిందుస్తాని సంగీతాన్ని తొలిసారిగా తెలుగు పాఠకలోకానికి పరిచయం చేసిన తొలి తెలుగు రచయిత పద్మశాలీ ఆణిముత్యం డాక్టర్ సామల సదాశివ మాస్టర్ జయంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పివైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుతోపాటు పలువురు సామల సదాశివ మాస్టారు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహితి సదస్సు సభ్యులు, కవి పెంద్యాల కిషన్ శర్మ, కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం ప్రదాన కార్యదర్శి కొంగ సంతప్‌కుమార్, గౌరవ అధ్యక్షులు కటుకం మధుకర్, బూర సమ్మయ్య, ఉపాధ్యాక్షులు పుట్ట దత్తాద్రి, పడాల రాజయ్య, పొట్టబత్తిని సదానందం, వంగని రవికుమార్, గౌరవ సలహాదారులు శంకరయ్య, వీరయ్య, సంయుక్త కార్యదర్శులు గంగాధర్, సదాశివ్, వెంకటేష్, వార్డు ఇంచార్జిలు అశోక్, తిరుపతి, యూవ కిరణాల కార్యదర్శులు సంతోష్, నరేష్, రాజేష్, నిఖిల్, ఉపాధ్యాయులు అవదూత చంద్రశేఖర్, మామిడాల తిరుపతయ్య, రాజ్‌కమలాకర్‌రెడ్డి, ఇస్తారి, పార్వతి రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

# లోనవెల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

<u>సిర్పూర్ (టి), ప్రభాతవార్త :</u>


సిర్పూర్ (టి) మండలంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో లోనవెల్లిలో వరి కొనుగోలు కేంద్రంను పీఏసీఎస్ చైర్మన్ మానేపల్లి బాపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి మొసపోకుండా సొసైటి ఆధ్వర్యంలో ప్రారంభించిన రైతు కొనుగోలు కేంద్రం ఉపయోగించుకోవాలని సూచించారు. ఎంపిటిసి సోయల్ మాట్లాడుతూ అకాల వర్షాలకు ధాన్యం తేమ శాతం ఎక్కువ ఉన్నా కూడా రైతులకు నష్టపోకుండా చూడాలని తనిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన ధరకే కొనుగోలు చేయాలని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో (పీఏసీఎస్) చైర్మన్ మానేపల్లి బాపు, ఏఈఓ శ్రీనివాస్, సీఈఓ రాకేష్, ఎంపిటిసి తుకారం, సురేష్, రూప్‌లాల్, కామ్రే విలాస్, మారుతి, పండరినాథ్, రైతులు, తదితరులు



పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో రాణించిన మోడల్ స్కూల్ విద్యార్థి

<u>ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :</u>



జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలకు చెందిన ఇంటర్మీడియెట్ విద్యార్థి రేకల తనిష్క్ అంతర్జాతీయ స్థాయి సాఫ్ట్ బేక్ బాల్ పోటీలో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించి స్వర్ణ పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ గురువారం తెలిపారు. భూటాన్‌లో జరుగుతున్న సౌత్ ఏషియా సాఫ్ట్‌బేస్ బాల్ చాంపియన్‌షిప్ (అంటర్ -17) పోటీల్లో బుధవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు బంగ్లాదేశ్ జట్టుపై ఘన విజయం సాధించి బంగారు పతకం కైవసం చేసుకుందని తెలిపారు. తనిష్క్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి స్వర్ణ పతకం తోపాటు బెస్ట్ క్యాచర్ అవార్డు సొంత చేసుకున్నట్లు తెలిపారు. తనిష్క్ స్వగ్రామం తుంపెల్లి కాగ తండ్రి రేకల తిరుపతి ఆటో డ్రైవర్, తల్లి సునీత గృహిణి, తనిష్క్ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుండి చదువుతున్నట్లు తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థి అంతర్జాతీయ స్థాయిలో రాణించి స్వర్ణ పతకం సాధించి పాఠశాలతో పాటు జిల్లాకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణం అని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా తనిష్క్‌ను ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీద్, వ్యాయామ ఉపాధ్యాయుడు బి. తిరుపతి, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ ప్రేమ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# మహిళల భద్రత, సైబర్ క్రైమ్‌పై అవగాహన

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త:</u>




మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సహకారంతో మహిళల భద్రత, సైబర్ క్రైం, డ్రగ్స్, ర్యాగింగ్ నిరోధంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు డ్రగ్స్ మొదలు చెడు వ్యసనాలకు సరికాకుండా తల్లిదండ్రుల కళలను నేరవేరాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ డిపార్ట్ మెంట్ నుండి విచ్చేసిన అధికారులు మహిళల భద్రత, సైబర్ క్రైం, ర్యాగింగ్ పై చేయు సూచనలు శ్రద్ధగా వినాలని విద్యార్థులను కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... డ్రగ్స్ ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల కల నేరవేర్చాలన్నారు. ఏఆర్ డిసిపి ప్రతాప్ మాట్లాడుతూ... సైబర్ మోసాలకు గురి కావద్దని అన్నారు. సైబర్ మోసాలు, ర్యాగింగ్ నిరోధానికి చేసే సూచనలను శ్రద్ధగా వినాలని తెలిపారు. కళాశాలలో ర్యాగింగ్ వల్ల విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు వివరిస్తూ డ్రగ్స్ మొదలగు వంటి వెల్లవద్దని అలాగే ర్యాగింగ్ చట్టాలు చాలా తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... సైబర్ మోసాలకు గురికావోద్దని సూచించారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా మోసాలకు గురి అయినట్లయితే వెంటనే డయల్ 100 లేదా 1930 నెంబర్లకు ఫోన్ చేయాలని లేదా ఎస్ఓఎస్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు తెలిపారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# జీవో ఎంఎస్ నంబర్ 59ను సద్వినియోగం చేసుకోవాలి

<u>ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :</u>

జీవో ఎంఎస్ నెంబర్ 59ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసిఫాబాద్ తహసీల్దార్ రామ్మోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవో ఎంఎస్ 59 ప్రకారం గతంలో దరఖాస్తు చేసుకున్న వారు ప్రభుత్వ భూమిని క్రమబద్దీకరణ చేసుకోవడానికి డిమాండ్ నోటీసు ప్రకారం ఇప్పటికి చాలానా కట్టని వారు 2 రోజుల్లో పూర్తిస్థాయిలో చెల్లింపులు చేసి అట్టి ప్రభుత్వ భూమిని క్రమబద్దీకరించుకోవాలని సూచించారు.

# జగిత్యాల ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో శిశువు మృతి

<u>జగిత్యాల, ప్రభాతవార్త :</u>



ఓ వైపు తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రభుత్వాసుపత్రుల్లోనే పురుడు పోసుకోవాలని, అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. కానీ పలు ఆసుపత్రుల్లో మాత్రం వైద్యుల నిర్లక్ష్యంతో రోగులు ఏమైపోతారో తెలియని పరిస్థితి నెలకొంటుంది. తాజాగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలో గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన శిశువు మరణించిన సంఘటనలో బాధిత కుటుంబ సభ్యులు చేసిన ధర్నాలో బిజెపి జగిత్యాల అసెంబ్లీ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి తదితరులతో కలిసి అట్టి ధర్నాలో పాల్గొన్న బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్‌మోహన్, ఈకార్య క్రమంలో యువమోర్చా సారంగాపూర్ అధ్యక్షులు దీటి వెంకటేష్, సామల సతీష్, మోహన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి తగున్యాయం చేసి, మాత శిశు కేంద్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంత నిర్లక్ష్యంతో ఎలా వ్యవహరిస్తారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగుల కుటుంబ సభ్యులతో పాటు బంధువులు కూడా ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్దమయ్యారు. నిర్లక్ష్యం చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఆడబిడ్డ వివాహాలకు సర్పంచ్ పెండ్లీ కానుకలు

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొంగోని అరుణ ఎల్లయ్యల కుమార్తె సాహిత్య వివాహం సాయితో గురువారం దేశాయిపల్లి ఫంక్షన్ హాల్ లో జరుగగా దీనికి గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య, మాజీ సర్పంచ్ సత్యనారాయణ లు హాజరై పెండ్లీ కానుకగా సాహిత్య కు సర్పంచ్ 5016 లు నగదు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా మండలంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన పోడ పత్రప్ నర్సమ్మ కనుకయ్యల రమ్య వివాహం రెడ్డిపల్లి కి చెందిన రాజుతో అదే గ్రామంలో గురువారం జరుగగా సర్పంచ్ హాజరై పెండ్లీ కానుకగా 5016 లు నగదు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు చింతల రాజయ్య, సత్తిరెడ్డి, పైడిమల్ల శ్రీనివాస్, పోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్షపరులకు అన్నదానం నిర్వహించిన ఎన్నారై

<u>ఎలిగేడు, ప్రభాతవార్త :</u>

జూలపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ధార బోయిన నర్సింగ యాద్ మామ అత్త మ్మలు కీర్తి శేషులు సామల శ్యామల లక్ష్యం రాజముల కొడుకు సామల ఆదిత్య యూఎస్ఏ వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం గురువారం అబ్బాలయంలో హను మాన్ దీక్ష పరులకు అన్నదానం నిర్వహించారు.

# ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

**-మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ త్వరలో ఆదిలాబాద్ పట్టణంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఈనేపథ్యంలో గురువారం పట్టణంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పర్యవేక్షించారు. నూతన మున్సిపల్ కార్యాలయ పనులు తుదిదశకు చేరుకున్న నేపథ్యంలో పనులను పరిశీలించి అధికారులకు విస్తృత సూచనలు చేశారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. పురపాలక కార్యాలయంలో ఆయా విభాగాలకు కేటాయించిన గదులను పరిశీలించారు. సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతన కార్యాలయంలో అన్ని వసతులు, సౌకర్యాలు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కమిషనర్ శైలజ, ఏఈ అరుణ్, డీఈ తిరుపతి, కౌన్సిలర్ మోబిన్, ఎస్సై నరేందర్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కుర్ర రమేశ్ దుర్మరణం

**-శోక సంద్రంలో కౌట గ్రామస్తులు**

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని తెలంగాణ -మహారాష్ట్ర సరిహద్దు గల బ్రిడ్జిపైన బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బాజీరావు బాబా శిష్యుడు అయిన మండలంలోని కౌట గ్రామానికి చెందిన కుర్ర రమేశ్ ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణంలో లారీ ఢీ కొట్టడంతో లారీ వెనక టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మహారాష్ట్రంలోని పాంఢ్ర కోడ పోలీసులు స్థానికుల కథనం ప్రకారం... వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సరిహద్దు గల మహారాష్ట్రలోని ఒక గ్రామంలో శుభకార్యానికి హాజరై జైనథ్ మండలంలోని కౌట గ్రామానికి తిరుగు ప్రయణమయ్యారు. వెనుక నుంచి వస్తున్న లారీ ద్విచక్రవాహాన్ని ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. గురువారం ఉదయం మహారాష్ట్ర పోలీసులు పెనుగంఠ బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించారు. సంబంధిత లారీని, డ్రైవర్ జైనథ్ మండల పోలీసు స్టేషన్‌కి తరలించారు.



**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే...**

కుర్ర రమేశ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న పొరుగు రాష్ట్రం అయిన పాంఢ్రకవుడ పోలీసు స్టేషన్ చేరుకొని కుటుంబ సభ్యులు జిట్టా రమేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులతో కేసు నమోదు చేయించారు. దీంతో పాటు శవ పంచనామా చేయించి పోస్టుమార్టం తర్వాత శవాన్ని జైనథ్ మండలంలోని కౌట గ్రామానికి ప్రయివేట్ వాహనం ద్వారా తరలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంగా ఉండాలని చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఆదిలాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, జైనథ్ సహకార సంఘం వైస్ చైర్మన్ కోరెడ్డి ఆనంద్‌రావు, మాజీ సర్పంచ్ మాసం రాజు, మాజీ ఎంపీటీసీ గంగుల రుక్మన్న, బీఆర్ఎస్ నాయకులు కో రెడ్డి నర్సింగ్ ఉన్నారు.

# బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదు..

**- డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

బీసీ సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం 2000కోట్లు ప్రవేశ పెట్టి అవమానపరిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆరువేల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టిందని, బీసీ సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయించారన్న అన్న పాయల్ శంకర్ వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. బీసీల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, కేవలం బడ్జెట్‌లో రెండు వేల కోట్ల రూపాయలను కేటాయించడమే అందుకు నిదర్శమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి ఆరువేల కోట్ల రూపాయలను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. కనీస అవగాహన లేకుండా బీజేపీ నేతలు విమర్శలు చేయడాన్ని తప్పు పట్టారు. ఈ సమావేశంలో ఎంపీపీ గంద్రత్ రమేశ్, మాజీ ఎంపీపీ సేవ్వా



లక్ష్మీ జగదీష్, నాయకులు చంద్రయ్య, కుమ్రా రాజు, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

# మార్పులు, చేర్పులపై బీఎల్‌ఏఓలు జాగ్రత్తలు పాటించాలి

**- తహసీల్దార్ రాఘవేంద్రరావు**

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని 42 గ్రామ పంచాయతీలలో పరిధిలోని ఆయా గ్రామాలలో గల పోలింగ్ కేంద్రాల పరిధిలో గల ఓటరు జాబితా మార్పులు, చేరుకులను బూత్ లెవల్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల తహసీల్దార్ రాఘవేంద్రరావు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన జైనథ్ మండల పరిషత్



కార్యాలయంలో ఆయా గ్రామాల బీఎల్ఏఓలు వివిధ రాజకీయ పార్టీ నాయకులకు ఓటర్ లిస్టు జాబితా మార్పులు, చేర్పులపై అవగాహన కల్పించారు. ఏమైనా అవకతవకలు ఉంటే ఫారం నింపి సరి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జైనథ్ మండల ఉప తహసీల్దార్ రాథోడ్ రాజేశ్వరి, ఆర్ఐలు నితిన్‌కుమార్, విజయ్‌లతో పాటు ఆయా గ్రామాల వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మినీ మహానాడు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ప్రతి ఏడాదికోసారి నిర్వహించే మినీ మహానాడు గురువారం ఎస్‌కెడీఎం గార్డెన్‌లో నిర్వహించారు. ఈకార్య క్రమానికి పార్లమెంట్ యూత్ అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న దాదాపుగా వందమంది వరకు ఈ మీటింగ్‌కు దగ్గరుండి తీసుకెళ్లారు. ఈకార్యక్రమానికి ముఖ్య నాయకులు జిల్లాపెల్లి ఆనంద్, కాసాని వీరేశం, స్టేట్ యూత్ అధ్యక్షుడు కోవకు జయరాం చందర్ పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

## మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం బోథ్ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు ఆదేశానుసారం తలమడుగు మండలంలోని అర్లి(కె), తలమడుగు, దోర్లి గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ 2లక్షల 45వేల చెక్కులను ఆయా గ్రామాలకు వెళ్లి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, జిల్లా నాయకులు కాటిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గోక జీవన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మగ్గిడి ప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నిత్యడి గంగాధర్, స్థానిక సర్పంచులు కిష్టన్న, ఎంపీటీసీ చంటి ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, రామయ్య, గజానన్, ఆనంద్, శేఖర్, నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన అరుగుల శ్రీనివాస్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన అరుగుల శ్రీనివాస్‌కి కామన్ పిక్సిడ్ పాయింట్ థిరామ్స్ పర్యవేక్షణలో ఫర్ పోర్ వీక్లీ కంపెటేబుల్ సెర్స్ మ్యాప్స్ ఆప్ ఏ ఎస్ మెట్రిక్ స్పేస్ అనే అంశంపై అధ్యయనం చేసినందుకు గణితంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇటీవల డాక్టరేట్ ప్రదానం చేసింది. దీనికి తలమడుగు మండలానికి చెందిన వారు కావడం తలమడుగు ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత అభినందనలు వ్యక్తం చేశారు.

# వధూవరులను ఆశీర్వదించిన జడ్పీ చైర్మన్

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని నడ్డంగూడ గ్రామానికి చెందిన రాథోడ్ మీనాక్షి గణపతి కుమార్తె వివాహ వేడుక నడ్డంగూడ గ్రామంలో ఘనంగా జరిగింది. ఈవివాహ వేడుకకు ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలు ఉట్నూర్ మాజీ వైస్ ఎంపీపీ సలీముద్దీన్, జీవవైవిద్య మేనేజ్‌మెంట్ జిల్లా కమిటీ సభ్యులు, మర్సుకోల తిరుపతి, సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయ సంఘ నాయకుడు రాథోడ్ అనిల్, బీఆర్ఎస్ యువ నాయకుడు జాదవ్ ప్రభాస్ పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని బీర్సయిపేట్ గ్రామ పంచాయతీ భవనంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు హాజరై ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం అందరూ సహకరించాలని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టెస్టులతో పాటు కళ్లద్దాలు ఉచితంగా ఇస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆత్రం లచ్చు పటేల్, సర్పంచ్ అంకవ్వ, సార్‌మేడి జక్కు పటేల్, వీఓ లీడర్ లక్ష్మీ బీఆర్ఎస్ నాయకులు సత్యం, డాక్టర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# జీబ్రా క్రాసింగ్‌లు లేవు...నిధులు అసలే లేవట...

**- సిరిసిల్ల పట్టణంలో కనిపించని జీబ్రా క్రాసింగ్‌లు**
**- అవస్థలు పడుతున్న పాదచారులు**

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణ సుందరీకరణ కోసం మంత్రి కేటీఆర్ వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినప్పటికీ అధికారుల నిర్లక్ష్య వైఖరితో కొన్నిచోట్ల లోటుపాట్లు జరుగుతూనే ఉన్నాయి. గత రెండు సంవత్సరాలుగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో జీబ్రా క్రాసింగ్‌లు లేకపోవడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పట్టణ సుందరీకరణలో భాగంగా జీబ్రా క్రాసింగ్‌లు వేసినప్పటికీ రెండు సంవత్సరాలుగా కురుస్తున్న భారీ వర్షాలకు జీబ్రా క్రాసింగ్‌లు చెడిపోయాయి. ముఖ్యంగా కలెక్టరేట్, రగుడు వద్ద మూడు రోడ్లు కలుస్తున్నాయి. రెండు బైపాస్‌లతో పాటు సిరిసిల్ల-కరీంనగర్ ప్రధాన రహదారి ఇక్కడే కలుస్తుంది. అక్కడి నుండి పెద్దూరు వరకు ఎడమవైపు తంగళపల్లి బ్రిడ్జి వరకు ఒక జీబ్రా క్రాసింగ్ కూడా లేకపోవడం శోచనీయం. ముఖ్యంగా పట్టణంలో ఉదయం సాయంత్రం పూట విపరీతంగా రద్దీ ఉంటుంది. ఈ సమయంలో పిల్లలు, మహిళలు, వృద్ధులు నడవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు ఎటువైపు నుండి వచ్చి ఢీకొడతారో తెలియని పరిస్థితి ఉంది. ఆర్అండ్‌బి అధికారులకు సంవత్సరం క్రితమే జీబ్రా క్రాసింగ్‌లు వేయాలని ఓ సామాజిక కార్యకర్త దరఖాస్తు చేసినప్పటికీ నిధులు లేవని నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలియజేశారు. కానీ ఇప్పటి వరకు ఒక్క జీబ్రా క్రాసింగ్ కూడా వేయలేదు. ఇదే విషయంపై ఆర్అండ్‌బి ఈఈని వివరణ కోరగా సిరిసిల్ల పట్టణానికి సంబంధించి మున్సిపల్‌శాఖ వారే జీబ్రా క్రాసింగ్ వేయాలని తమ శాఖలో నిధులు లేవని తెలిపాడు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేయగా ఫోన్ ఎత్తలేదు.

# అధ్వాన్నంగా ఆశిరెడ్డిపల్లి రహదారి

**- పట్టించుకోని అధికారులు**

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం రామన్నపేట గ్రామం నుండి ఆశిరెడ్డిపల్లి గ్రామం వరకు కిలోమీటర్ రహదారి కంకరతేలి పూర్తిగా అధ్వాన్నంగా మారినా పట్టించుకునే వారే లేకుండా పోయారు. గత 10 సంవత్సరాల క్రితం పంచాయతీరాజ్ శాఖ ద్వారా రహదారి నిర్మాణం చేపట్టారు. కంకర వేసి నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో గ్రామ చెరువు నుండి ఊట నీరు రావడంతో రహదారిలో కంకర తేలడంతో కాలినడక కూడా ఇబ్బందిగా మారే పరిస్థితి ఏర్పడింది. ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాలని గ్రామ సర్పంచి అంచ సుమ శ్రీహరిరెడ్డి గ్రామపంచాయతీలో తీర్మానం చేసి అధికారులకు అందజేశారు. ఇప్పటికి కూడా ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని గ్రామ సర్పంచి సుమ శ్రీహరిరెడ్డి ఆరోపిస్తున్నారు. నర్సింగాపూర్, అనంతపల్లి, ఆశిరెడ్డిపల్లి గ్రామాల ప్రజలు ప్రతిరోజు ఇదే రహదారి గుండా మండల కేంద్రానికి వెళ్తుంటారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లను ప్రభాతవార్త వివరణ కోరగా ఆశిరెడ్డిపల్లి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేయడం జరిగిందన్నారు.

# శ్రీ కృష్ణవేణి విద్యార్థులను అభినందించిన డిఈఓ రమేష్

సిరిసిల్ల బ్యూరో, మే 11, ప్రభాతవార్త :



పదవ తరగతి పరీక్ష పలితాల్లో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబర్చారు. అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులను డిఈఓ రమేష్ అభినందించారు. పదవ తరగతి పరీక్ష పలితాల్లో సిరిసిల్ల పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన 6 మంది విద్యార్థులు 10 జిపిఏ సాదించారు. మొత్తం 53 మంది విద్యార్థుల్లో ఎ బానుజ, జె ప్రణవి, ఎల్ హర్షిత, ఎన్ శ్రీజ, వి మనోజ్, పి సాయిశ్రీలు పది జిపిఏ సాదించారని స్కూల్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. ఈ పలితాలు సాదించేందుకు కృషి చేసిన స్కూల్ ఉపాద్యాయులకు, తల్లిదండ్రులకు రాజి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కోళ్ళమద్దిలో బోరు మోటారు ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో బోరు మోటార్‌ను గ్రామ సర్పంచ్ ఏనుగుల కేశవరావు గురువారం ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధుల ద్వారా లక్ష అరవై వేలు మంజూరుతో ఆలయంలో బోరు మోటారు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు శాస్త్ర బోయిన లక్ష్మణ్, సురేష్, దేవగౌడ్, దేవరాజుతో పాటు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి లగిశెట్టి చేయూత

**- పుస్తె, మట్టెలు అందజేత**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన కీ.శే. కాసర్ల బాలయ్య కీ.శే. అంజవ్వల కూతురు మనస్విని వివాహానికి తన వంతు సాయంగా శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్ పుస్తె, మట్టెలు, గాజులు, పట్టుచీర అందించగా, ట్రస్టు చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్ పుస్తె, మట్టెలు, గాజులు, పట్టుచీర అందించగా ట్రస్టు సభ్యులు గురువారం మనస్వినికి అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిటిసి బైరినేని రాము, వధువు బంధువులు వివాహానికి సాయం అందించిన లగిశెట్టి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బైరినేని రాము, ట్రస్టు సభ్యులు పోగుల రాము, గుండెల్లి వేణు, చొప్పదండి అంజన్న, మురళిగౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా బొల్లి రామ్మోహన్, అధ్యక్షుడిగా ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్య క్షులుగా ఆలకుంట దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా గుంజె అంజి, కోశాధికారిగా గరిపెల్లి వెంకన్న, గౌరవ సలహాదారులుగా ఆసాని సంజీవరెడ్డి, అక్కపెల్లి గంగారెడ్డి, నల్వాల పూర్ణచందర్, వెంకటరమణారెడ్డి, జంగంపల్లి శేఖర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీను, బాలకృష్ణ, రాజు, దేవయ్య, యాదగిరి, సురేష్, ప్రవీణ్, ప్రేమ్‌సాగర్, కురుమయ్య, వెంకటేష్‌లు నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ ట్రాక్టర్ యూనియన్ అభివృద్ధికి కృషిచేస్తామని తెలిపారు.

# ఏకలవ్య భవన్ నిర్మాణ పనులకు భూమి పూజ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని 12వార్డు చంద్రంపేటలో ఏకలవ్య భవన్ నిర్మాణంకు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగ రావు భూమి పూజ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ అన్ని మతాల వర్గాల మనోభావలను గౌరవిస్తు ప్రభుత్వ పరంగా అయా వర్గాల అభివృద్ధికి కృషి చేస్తు అదర్శవంతమైన లౌకిక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పథంలో ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. చంద్రంపేట వార్డులో ఎకలవ్య యువజన సంఘం నిర్మాణం కోరకు 20లక్షల రుపాయల ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ రాజిరెడ్డి, మీనయ్య, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, సతీష్, ఏకలవ్య జిల్లా అధ్యక్షుడు, నాయకులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయితి కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పంచాయితి కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి, రెగ్యులర్ చేయాలని జిల్లా అధ్యక్షుడు ప్రవిణ్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట పంచాయితి కార్యదర్శుల సమస్యల పరిష్కరంకు చేస్తున్న గురువారం సమ్మె 14 రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షుడు ప్రవిణ్ మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను తప్పు పట్టారు. ప్రభుత్వ తక్షణమే జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి రెగ్యులర్ చేమాలని అన్నారు. కొంత మంది ఉద్దేశపూర్వకంగానే ఐక్యతను దెబ్బ తీసేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొడుతామని అన్నారు. కార్యదర్శులు సంఘం ప్రయోజనాలకు వ్యతిరేకంగా వివరించడంపై అగ్రహించి జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సంఘం రాష్ట్ర ,జిల్లా అద్యక్షుడు రాజేశ్వరరావును బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన దీక్షలో పంచాయితి కార్యదర్శులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని మంగళగడ్డ హనుమాన్ దేవాల యం వద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే హిందూ ఏక్తాయాత్ర కార్యక్రమ పోస్టర్‌ను హిందూ సోదరులు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో బండి సంజయ్ ఆధ్వర్యంలో 14న ఆదివారం సాయంత్రం నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోల కృష్ణ, సౌల్ల క్రాంతి, మల్లేశం, మల్లారపు సంతోష్‌రెడ్డి, ఏళ్ళ గిరిధర్‌రెడ్డి, మెంగని మహేందర్, మీస సంజీవ్, బాద నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం విఫలం

**- కొనసాగుతున్న ఇంటింటికీ సీపీఐ కార్యక్రమం**
**- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్**



ఆదిలాబాద్, ప్రభాతవార్త:
ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. గురువారం తలమడుగు మండలంలోని లల్గడ గ్రామంలో ఇంటింటికీ సీపీఐ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇంటింటికీ కరపత్రం పంచుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. పలు కాలనీలో ఇంటిం టికీ తిరుగుతున్న క్రమంలో కాలనీవాసులు అనేక సమ స్యలు బాగా ఉన్నాయని తెలియజేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ధరలు నియంత్రించడంలో పూర్తి విఫలమైందని, ధరలు పెరిగి పోవడంతో మధ్యతరగతి, పేదలపై పెను భారం పడిందన్నారు. ఉద్యోగాలు లేక యువకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యలపై పేదల పక్షాన ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ తలమడుగు మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు మాచర్ల శ్రీనివాస్ యాదవ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిల్క దేవిదాస్, సీపీఐ తలమడుగు మండల సహాయ కార్యదర్శి దుర్వా కిషన్, మండల కార్యవర్గ సభ్యులు ఆత్రం రాములు, పాండురంగ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు కుడుమేత విజయ్, మండల సీపీఐ సీనియర్ నాయకులు రెడ్డి సిడం నాగోరావ్ పాల్గొన్నారు.

# స్పష్టమైన ఓటర్ల జాబితాను రూపొందించాలి

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త
నూతన ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో సవరణాలు తొలగింపుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్



బదావత్ సంతోష్ అన్నారు. గురువారం రోజున కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్‌తో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి, రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలదేవి, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, తొలగింపులలో పొరపాట్లు లేకుండా పూర్తి వివరాలతో జాబితా రూపొందించాలని తెలిపారు. నూతన ఓటరు నమోదుకు గతంలో ప్రామాణికంగా ఉన్న జనవరి 1వ తేదీన మార్పు చేస్తూ జనవరి1, ఏప్రిల్1, జూలై 1, అక్టోబర్1 తేదీలను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2022 జనవరి 5 నుండి 2023 జనవరి 5వ తేదీన జరిగిన నూతన ఓటర్ల నమోదులో భాగంగా జిల్లాలో 15వేల 459 మంది తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో 5వేల 370 మంది, చెన్నూర్ నియోజకవర్గ సరిధిలో 5వేల 565 మంది, బెల్లంపల్లి నియోజకవర్గంలో 3వేల 524 మంది ఉన్నారని తెలిపారు. ఓటరు జాబితాలో నమోదు అయి ఉండి పేరు, చిరునామ మార్పుల కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జాబితాలో వివరాల తొలగింపు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటిసు జారీ చేసి తొలగింపు చేయాలని, ఈ క్రమంలో జిల్లాలో 17వేల 517 మంది వివరాలు తొలగించడం జరిగిందని తెలిపారు. ఓటర్ల తొలగింపు కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అధికారులు జాగ్రత్త వహించాలని, తొలగింపు వివరాలను మరొకసారి పరిశీలించు కోవాలని తెలిపారు. జనవరి 5వ తేదీ తుది ఓటర్ల జాబితాను ప్రకటించిన తరువాత మరో 10 వేల దరఖాస్తులు పరిశీలించవలసి ఉందని, త్వరలో పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఈ.ఆర్.ఓ. నెట్‌లో వచ్చిన



దరఖాస్తుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం పరిష్కరించడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ సమావేశం ప్రతి వారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్థాయిలో నిర్వహిస్తూ పార్టీల ప్రతినిధులకు ఫారం-9,10,11లను అందజేయం జరుగుతుందని, అభ్యంతరాలు, ఆక్షేపణలను సూచించాలని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ.వి.ఎం., వి.వి పాట్లు, కంట్రోల్ యూనిట్లు పరిశీలనలో భాగంగా జూన్ 1వ తేదీ నుండి మొదటి స్థాయి పరిశీలన ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ.వి.ఎం. గోదాములో భద్రపరిచిన ఈ.వి.ఎం.లు కంట్రోల్ యూనిట్లు, వి.వి పాట్లను ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ క్యాడర్లో అసంతృప్తి

**టికెట్ కోసం ఎదురుచూస్తున్న నాయకులు**
**.. పార్టీ పటిష్టతపై కానరాని చర్యలు**
**.. సొంత ఖర్చులతో పార్టీ మీడింగులకు నియోజకవర్గ నాయకులు**
**... సమీపిస్తున్న సార్వత్రిక ఎన్నికలు**

జైనూర్, ప్రభాతవార్త :
జిల్లా కాంగ్రెస్ క్యాడర్లో రోజు రోజుకు ఆసమ్మతి, అసంతృప్తి పెరుగుతుంది. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బరిలో దిగేందుకు నాయకుల మద్య కనిపించే పోటీ పార్టీ పరిష్టత పై కానరావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటు పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు గాని అటు ఎమ్మెల్యే టికెట్టు ఆశావాహుల్లో గాని పార్టీ ప్రతిష్టతపై చర్యలు కానరావడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కారణంగా నియోజకవర్గ కేడర్లో నిరుత్సా హం పెరుగుతుంది. పార్టీ ప్రతిష్టత, ప్రజల్లో భరోసా నింపేందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గత నెల 26న ఆదిలాబాద్ జిల్లాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఇటీవల పార్టీ శ్రేణుల్లో ఉత్సా హం నింపేందుకు రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్, సరూర్నగర్‌లో ప్రియాంక గాంధీ



సమావేశం నిర్వహించారు. రెండు కార్యక్రమాలకు కూడా జిల్లా పార్టీ అధ్యక్షుడు గాని, ఎమ్మెఎల్య టికెట్ బరిలో ఉన్న గణేష్ రాథోడ్, మర్సుకోల సరస్వతి గానీ నియోజకవర్గ నాయకులకు అంతగా ప్రధాన్యత కల్పించలేదని కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. పార్టీ జిల్లా బాధ్యులు, టికెట్ ఆశావాహులు ఎలాగే వ్యవహిరిస్తే ఎన్నికల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నియోజకరవ్గ నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పార్టీ ఉన్నత నాయకులు జిల్లా క్యాడర్‌కు భరోసా కల్పించాల్సిన అవసరం చాలా ఉందని పార్టీ శ్రేణులు అభిప్రాయం పడుతున్నారు.

## నిరుద్యోగుల ఉపాధికి
# మార్గం పీఎంఈజీపీ

**-లక్ష నుంచి 50లక్షల వరకు రుణాల మంజూరు**
**- భారీ రాయితీలు**
**- బీజేపీ నాయకులు నల్ల రత్నాకర్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరు ద్యోగ యువతకు స్వయం ఉపాధి భరోసా కల్పించాలనే ఉద్దేశంతో కేంద్రం లోని బీజేపీ మోడీ ప్రభుత్వం ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్ మెంట్ జనరేష్ ప్రోగ్రామ్ ప్రవేశ పెట్టిందని, స్వశక్తితో నిలబడాలనుకునే నిరు ద్యోగులకు ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం ఎంతగానో దోహపడి, నిరుద్యోగుల ఉపాధికి మార్గంగా నిలుస్తుందని బీజేపీ రిటైర్డ్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు నల్ల రత్నాకర్ రెడ్డి తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గతంలో ప్రధాన మంత్రి రోజ్ గార్ యోజన, గ్రామీణ ఉపాధి కల్పన పథకం అనే రెండు రకాల పథకాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించేదని, అనంతరం మోడీ ప్రభుత్వంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతర పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ ద్వారా ఈ పథకం అమలవుతుందన్నారు.

# లక్కీ డిప్ పేరుతో నిజమైన లబ్దిదారుల కడుపు కొట్టిన జోగురామన్న

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
లక్కీ డిప్ పేరుతో నిజమైన లబ్దిదారుల ఎమ్మెల్యే జోగురామన్న కడుపు కొట్టారని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9న ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లక్కీ డిప్ పద్దతిలో ఎంపిక చేయడం జరిగిందని కానీ లక్కీ డిప్‌లో పేర్లు వేసిన వాళ్లలో పేదలు ఎవరూ లేరు బీఆర్ఎస్ పార్టీ నాయకుల బంధువులు ప్రభుత్వ ఉద్యోగులు ఇన్కమ్ టాక్స్ కడుతున్న ఆర్థికంగా సంపన్నులు ఉన్నారు దాదాపు 8వేల మంది పేదలు అర్జీ చేసుకున్నారన్నారు. మొదటగా అర్జీలు స్వీకరించిన క్రమంలో నిజమైన



లబ్దిదారులను గుర్తించకుండా అర్హత కలిగిన వారిని కలగని వారిని ఒకే దగ్గర చేర్చడం వల్ల ఈ తప్పిదం జరిగిందన్నారు. ఈవిషయంలో జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి పేదలకు న్యాయం చేయలేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## వరి కొనుగోలు
# కేంద్రాలు పరిశీలన

దహెగాం, ప్రభాతవార్త :



దహెగాం మండలంలోని దహెగాం, లగ్గాం, ఒడ్డుగూడలలోని వరి కొనుగోలు కేంద్రాలను గురువారం నాడు డీఎం గోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యంను ఆరబెట్టిన తర్వాత ప్యాడి క్లీనర్ పోయాలని రైతులకు తెలియజేశారు. గ్రామాల రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శోభన్, వెన్నెలలు, సీఈఓ బక్కయ్య, సెంటర్ ఇంచార్జిలు నారాయణ, జీవన్, రైతులు పాల్గొన్నారు.